ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
ఆదివారం 16 జూన్ 2024

పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరువు 8లో..

పకడ్బందీగా, పారదర్శకంగా మెడికల్ బోర్డు 8లో..



పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కొందరికేనా?

- 2019 ఫిబ్రవరి వరకు పట్టాలు ఉన్న వారికే వర్తింపు
- నాలుగేళ్లయినా నిబంధనలు మార్చని కేంద్ర ప్రభుత్వం
- మార్పులు, చేర్పులు చేసి వర్తింపజేయాలని డిమాండ్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా కొంత మంది రైతులకే ప్రయోజనం చేకూరుతున్నది. 2019 ఫిబ్రవరి నాటికి పట్టాలు కలిగి ఉన్న అర్హులైన రైతులకే పథకాన్ని వర్తింపజేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆ తర్వాత పట్టాలు పొందిన రైతులకు మాత్రం పథకం ద్వారా లబ్ధి పొందే అవకాశం లేకుండా పోతున్నది. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం ఈసారైనా నిబంధనల్లో మార్పులు తీసుకవచ్చి అర్హులైన వారికి వర్తింపజేయాలనే డిమాండ్ పెరుగుతున్నది. నాలుగేళ్లగా తమకు కూడా పెట్టుబడి సాయాన్ని అందించాలని రైతులు వేడుకుంటున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2018 యాసంగి సీజన్ నుంచి అమలుచేస్తున్న రైతుబంధు పథకాన్ని పట్టా కలిగిన ప్రతి రైతులకు వర్తింపజేస్తున్నది. ఏడాదికి ఎకరం భూమికి 10 వేల రూపాయల చొప్పున ఎన్ని ఎకరాలు ఉంటే అంతే మొత్తంలో పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నది. ఈ పథకం ద్వారా ప్రతి సీజన్‌లో దాదాపు లక్షా 42 వేల మంది రైతులకు 136 కోట్ల రూపాయల నిధులను జమ చేస్తున్నది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి ఏటా జిల్లాలోని 67,332 మంది రైతులకు మాత్రమే 40 కోట్ల 39 లక్షల 92 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో మూడు విడతల్లో జమచేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని తీసుక వచ్చింది. ఈ పథకం ద్వారా పట్టా భూములు కలిగి ఉన్న రైతులకు భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.6 వేల రూపాయలు అందజేస్తున్నది. ఈ డబ్బులను మూడు విడతల్లో రూ.2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇప్పటివరకు 14 విడతల్లో 2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుబంధు పథకం ద్వారా పట్టా కలిగిన ప్రతి ఒక్కరికి ఎంత విస్తీర్ణం ఉంటే ఆ మేరకు ఖాతాల్లో సీజన్ ఆరంభానికి ముందు డబ్బులను జమ చేస్తున్నారు.

జిల్లాలో 30 వేల మంది ఎదురుచూపులు..

కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 2019 ఫిబ్రవరి వరకు పట్టా కలిగి ఉండి, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు కానీ వారికి పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరి వ్యక్తుల పేరిట భూములు ఉంటే ఒక్కరికే వర్తింపజేస్తున్నారు. ఎవరైనా పట్టాదారుడు మరణిస్తే ఆ భూమిని విరాసత్ చేసుకున్న వారికి తిరిగి పథకాన్ని వర్తింపజేస్తున్నారు. తమ అవసరాల రీత్యా లబ్ధిదారులు ఎవరికైనా భూములను విక్రయించుకుంటే ఆ భూములను కొనుగోలు చేసిన రైతులకు పథకాన్ని వర్తింపజేయడం లేదు. రాష్ట్రంలో 2015లో గత ప్రభుత్వ హయాంలో భూప్రక్షాళన చేపట్టి 2017 నుంచి హై సెక్యూరిటీ గల పాసు పుస్తకాలను రైతులకు అందజేసింది.. 2019 ఫిబ్రవరి నాటికి చాలా మందికి పట్టాదారు పాసుపుస్తకాలు అందకుండా పోయాయి. ధరణి పోర్టల్‌లో అప్పటికి భూముల వివరాలు అప్‌డేట్ కాలేదు. వివాదాస్పద భూముల పరిష్కారంలోనూ జాప్యం జరిగింది. భూముల రికార్డుల ప్రక్షాళనలో కొన్ని తప్పులు దొర్లాయి. వాటిని సరిదిద్దే నాటికి ప్రభుత్వానికి రెండేళ్లు పట్టింది. ఈ క్రమంలో రాష్ట్రంలో చాలా మంది రైతులకు 2019 ఫిబ్రవరి తర్వాత పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం ద్వారా గడిచిన యాసంగి సీజన్‌లో లక్షా 42 వేల మంది రైతులకు 136 కోట్ల రూపాయల నిధులను జమ చేసింది. కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా 67,332 మంది మాత్రమే నమోదై ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం చూసినా జిల్లాలో మరో 30 వేల మంది రైతులకైనా ఈ పథకం వర్తిస్తుంది. ఈ విషయమై పలుసార్లు రైతులు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా కూడా ప్రయోజనం లేకుండా పోతున్నది. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులైన వారికి వర్తింపజేయాలనే డిమాండ్ పెరుగుతున్నది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి పథకంలో చేర్పులు, మార్పులు చేసి అర్హులైన వారికి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని వర్తింపజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్‌గా కోయ శ్రీహర్ష నియామకం

- ఖమ్మం జిల్లాకు ముజమ్మిల్ ఖాన్ బదిలీ


కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి కలెక్టర్‌గా కోయ శ్రీహర్షను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇక్కడ పనిచేస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను ఖమ్మం కలెక్టర్‌గా బదిలీచేశారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్రవ్యాప్తంగా పలువురు జిల్లాల కలెక్టర్లను బదిలీ చేసింది. 2018 బ్యాచ్‌కు చెందిన శ్రీహర్ష ప్రస్తుతం నారాయణపేట కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఖమ్మం పట్టణంలోని జయనగర్‌లో నివాసం ఉండే ఉపాధ్యాయులు వెంకట్రావు, సులోచన దంపతులకు జన్మించిన శ్రీహర్ష మొదటి నుంచి చదువులో ముందుండేవాడు. సెయింట్ ఫ్రాన్స్ పాఠశాలలో చదివిన ఆయన ఎన్ఐటీ జంషేడ్‌పూర్‌లో 2012 నుంచి 2016 వరకు బీటెక్‌లో ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్ కోర్సు చదివారు. తర్వాత హైదరాబాద్‌లో ఒక మల్టినేషనల్ ఉద్యోగం చేశాడు. ఆ క్రమంలోనే సివిల్స్ రాయాలనే సంకల్పంతో యూపీఎస్సీకి ప్రిపేర్ అయ్యాడు. ఎలాంటి కోచింగ్ లేకుం డానే 2018లో సివిల్స్‌లో ఆల్ ఇండియాలో 6వ ర్యాంకు సాధించాడు. ఐఏఎస్‌లో శిక్షణ అనంతరం తెలంగాణ రాష్టానికి అలాట్ అయిన తర్వాత మొట్టమొదటిసారిగా గద్వాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమితులయ్యారు. అక్కడి నుంచి 2022 అక్టోబర్ 9న నారాయణపేట కలెక్టర్‌గా నియమితులయ్యారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చే శ్రీహర్ష ప్రతి రోజు కలెక్టరేట్‌లో సాయంత్రం 4నుంచి 5గంటల వరకు ప్రజల సందర్శనార్థం సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించారు. ఆయనకు భార్య విజయ, ఒక కుమారుడు ఉన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన ముజమ్మిల్ ఖాన్..

గత ఏడాది జూలై 15న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడికి పదోన్నతిపై కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన ముజమ్మిల్‌ఖాన్ విద్య, వైద్యానికి అధికప్రాధాన్యం ఇచ్చారు. వారంలో నాలుగైదు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను విజిట్ చేసి పేద, మధ్య తరగతి ప్రజలకు సేవలు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రతి బుధవారం వివిధ శాఖల అధికారులను ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకునేలా చర్యలు తీసుకున్నారు. అలాగే అత్యంత ప్రధానమైన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను ఒక ఎన్నికల అధికారిగా అందరి అధికారులు, సిబ్బందిని సమన్వయపరిచి సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించారు. ఎక్కడ కూడా అల్లర్లు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చేశారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేశారు.

తెలంగాణకు విదేశీ పెట్టుబడులు శుభసూచకం

మంథని, జూన్ 15 : తెలంగాణ రాష్ట్రానికి మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో విదేశీ పెట్టుబడులు రావడం శుభసూచకమని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధానకార్యదర్శి గోటికార్ కిషన్‌జీ శనివారం వెల్లడించారు. మంథని నియోజకవర్గంలో రూ.700కోట్ల కోకా కోలా కంపెనీ ప్లాంట్ ఏర్పాటు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవ తీసుకోవడంతో ఈప్రాంత యువతకు ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. మంథని ప్రాంత అభివృద్ధే మంత్రి శ్రీధర్‌బాబు లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

కమాన్‌పూర్, జూన్ 15 : మంథని నియోజకవర్గంలో రూ.700 కోట్లతో కోకో కోలా కంపెనీతో ఒప్పందం చేయించి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు కృషి చేసినందుకు శనివారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జిల్లాలో కోకా కోలా యూనిట్ ఏర్పాటుతో మంథని నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, నాయకులు రంగు సత్యం గౌడ్, ముస్తాక్, అల్లు రామచందర్ గౌడ్, నర్సయ్య గౌడ్, కుక్కరవి, సయ్యద్ ఇక్బాల్, గుంజపడుగు రవి, అనవేనా లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ఆరేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన

కామాంధుడిని కఠినంగా శిక్షించాలి

- గోదావరిఖనిలో నిందితుడి దిష్టిబొమ్మ దహనం


నిందితుడి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళలు

కళ్యాణ్‌నగర్, జూన్ 15: సుల్తానాబాద్‌లో చిన్నారిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని చౌరస్తాలో నిందితుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి మత్తులో చిన్నారిపై ఘటనకు పాల్పడ్డాని, రాష్ట్రంలో రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని, దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, స్వప్న, రమాదేవి, సరిత, లక్ష్మి, చంద్రకళ, లత, రేణికుంట్ల నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి...

సుల్తానాబాద్‌లో అభం శుభం తెలియని చిన్నారిపై అత్యాచారం, హత్య చేసిన నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా చిన్నారులపై, మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని, రాష్ట్రంలో గంజాయి పెరిగిపోయిందని, గంజాయి మత్తులో యువకులు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని,నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

మానవ మృగాన్ని శిక్షించాలి..

ఆరేళ్ల చిన్నారిని చిదిమేసిన మానవ మృగాన్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు కాంపెల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైస్‌మిల్లులో నివసిస్తున్న చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేయడం రోజురోజుకు ఆడపిల్లలపై అఘాయిత్యాలు పెరిగాయనడానికి ఇది నిదర్శనమన్నారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

సుల్తానాబాద్, జూన్ 15: సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి సమీపంలోని రైసు మిల్లుల వద్ద చిన్నారిపై హత్యాచారం కేసులో విచారణ జరిపి న్యాయం చేసేందుకు వెంటనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. సుల్తానాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ సుల్తానాబాద్‌లో జరిగిన చిన్నారి హత్య ఉదంతంతో సభ్య సమాజం తలదించుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం, దేశమంతా ఈ సంఘటనపై స్పందించిందన్నారు. ప్రతిఒక్కరూ ఖండించారని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం డిమాండ్ వచ్చిందని, చివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్పందించారని గుర్తుచేస్తూ ఈ కేసు సత్వర విచారణకు, సత్వరశిక్ష కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లు యజమానులు వలస కూలీలను తీసుకువచ్చే ముందు వారి నేర చరిత్రను తెలుసుకుని ఆ తర్వాతనే పనిలో పెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, కొమ్మిడి కుమార్ రెడ్డి, వడ్లకొండ మహేష్ గౌడ్, ఎగురం రామస్వామి, నల్లవెల్లి శంకర్ జోగేందర్, కందుల శ్రీనివాస్, శేఖర్, సంతోష్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ సెక్షన్ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారం

ఏఈ మహేందర్

రామగిరి, జూన్ 15: మండలంలోని బేగంపేట్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని ఏఈ మహేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న బేగంపేట్ సెక్షన్ పరిధిలోని రత్నాపూర్ కార్యాలయంలో వినియోగదారులు తమ వినతిపత్రంతో సంప్రదించాల్సిందిగా కోరారు. సమస్య పరిష్కరించే దిశగా సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. గతంలోని బుధవారంపేట్ గ్రామంలో రైతుల పొలాల్లో వేసిన పోల్స్‌కు సంబంధించిన స్టే వైర్‌లను తొలగించడం మూలంగా విద్యుత్ పోల్స్ వంగిపోయయాని పేర్కొన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు మరమ్మతులు చేశామని పేర్కొన్నారు. స్టే వైర్‌లను ఎవరు తొలగించవద్దని కోరారు. మిడిల్‌పోల్స్ డ్యామెజ్ అయిన పోల్స్ విషయం తమ దృష్టికి తెచ్చినట్లైయితే తక్షణం చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. వ్యవసాయ పంప్‌సెట్‌లకు కనెక్షన్ కావాల్సిన వారు మీ సేవాలో దరఖాస్తు చేసుకున్నట్లైతే విద్యుత్ కనెక్షన్ కల్పిస్తామని పేర్కొన్నారు. బేగంపేట్ సెక్షన్ పరిధిలోని రత్నాపూర్‌లో ఉదయం 10 గంటల నుంచి 1 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని ఏఈ తెలిపారు.

మియాపూర్‌లో మహిళ ఆత్మహత్య

సుల్తానాబాద్, జూన్ 15: సుల్తానాబద్ మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన సీపతి అంజలి(36) అనే మహిళ శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మియాపూర్ గ్రామానికి చెందిన అంజలికి కాట్నపల్లికి చెందిన శ్రీనివాస్‌తో 18 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. భార్యభర్తల మధ్య తలెత్తిన విభేదాల కారణంగా కొన్నేళ్ల నుంచి అంజలి మియాపూర్‌లో ఉంటోంది. శనివారం ఉదయం ఉపాధి పనికి వెళ్లి ఇంటికి వచ్చిన అంజలి కొంత సేపటికి పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు మొదట పెద్దపల్లి అసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. కరీంనగర్‌లో డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించినట్లు మృతురాలి సోదరుడు సతీష్ తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు కుమారుడు ఉన్నారు. అంజలి ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో
వాహనాల తనిఖీలు

తిమ్మాపూర్, జూన్ 15: రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వి ద్యా సంస్థల వాహనాలతో పాటు ఇతర వాహనాల తనిఖీ కొనసాగాయి. శనివారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 8 వాహనాలను సీజ్ చేసినట్లు డీటీసీ పురుషోత్తం తెలిపారు. ఇందులో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుస్తున్న విద్యా సంస్థల బస్సులు 3, టాక్స్ లేకుండా నడుస్తున్న వాహ నాలు 4, ట్యాక్స్ చెల్లించని ట్రాక్టర్ ట్రాలీని సీజ్ చేసి జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తరలించినట్లు డీటీసీ తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎంవీఐలు జె ప్రమీల, బి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీ


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

- కిటకిటలాడిన నరసింహుడి ఆలయం

ధర్మపురి, జూన్ 15: ధర్మపురి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ విపరీతరంగా పెరిగింది. దీంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అనుబం ధ ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. క్షేత్ర నలుమూలల నుం చి ఉదయం వరకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుంచి భక్తులు నేరుగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకుని స్వామి ద ర్శనం చేసుకున్నారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగో లు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కళ్యాణం పూజలు చేయించారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరించారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పం డితులు ముత్యాలశర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభి షేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర


పెద్దమ్మతల్లికి పూజలు చేస్తున్న గ్రామస్థులు

మెట్‌పల్లి రూరల్, జూన్ 15: మండలంలోని బండలింగాపూర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను ముదిరాజ్‌ల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహింస్తున్నారు. శనివారం గ్రామంలో అమ్మవారిని పూర్వ వీధుల గుండా నిర్వహకులు డప్పుచప్పుళ్ల మధ్య ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆల యంలో అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు, హారతి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భం గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంద ర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. నిర్వాహకులు శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కు రిసి పాడి పంటలు పండి గ్రామస్థులు సంతోషంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిటి రాజేందర్, రెండ్ల రమేష్, శ్రీనివాస్, జెట్టి లక్ష్మణ్, నరేష్‌రెడ్డి, దొంతుల శ్రీకాంత్, జంగిడి శ్రీధర్, పల్లికొండ వినోద్, పాల్గొన్నారు.

'మైనార్టీ గురుకులాల్లో అక్రమ అడ్మిషన్లను రద్దు చేయాలి'

కరీంనగర్ టౌన్, జూన్ 15: మైనార్టీ గురుకులాల్లో జరుగుతున్న అక్రమ అడ్మిషన్లను రద్దు చేసేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులు జోక్యం చేసుకోవాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. 75శాతం ముస్లిం మైనార్టీలతో భర్తీ చేయాల్సిన సీట్లలో నాన్ మైనార్టీలతో భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారంలో వేలాది రూపా యల చేతులు మారుతున్నాయన్నారు. కరీంనగర్ జిల్లాలోని మైనార్టీ గురుకులా ల్లోనే అక్రమాలు ఎక్కువగా చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గానికి చెందిన ఓ పార్టీ నేత ఫోన్‌తో 12 అడ్మిషన్లు ఎలా పొందారో, ఇప్పటికప్పుడు 120 మంది మైనార్టీలు కాని వారిని తీసుకోవాలని టెమ్రీస్ హెడ్ ఆఫీస్ నుంచి ఆదేశాలు ఏ విధంగా జారీ చేశారో ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. మైనార్టీయేతర విద్యార్థులకు అక్రమ అడ్మిషన్లు ఇచ్చి మైనార్టీ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్రలను చూస్తూ ఊరుకోబోమని అహ్మద్‌హుస్సేన్ హెచ్చరించారు. ఈవ్యవహారాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు.

కొండగట్టులో భక్తుల సందడి


ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి

మల్యాల, జూన్ 15: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయంలో భక్తులు అభిషేకాలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

తాగునీటి కోసం గిరిజనుల కష్టాలు



ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న గిరిజనులు

వీర్నపల్లి, జూన్ 15: వీర్నపల్లి మండల పరిధిలో ని రాశిగుట్ట తండా గిరిజ నులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నా రు. అధికారులు ఏర్పాటు చేసిన ట్యాంకర్ల నీరు సరి పోవడం లేదని గిరిజనులు వాపోతున్నారు. తండా గిరి జనులకు సరిపడా తాగు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారు లను వేడుకుంటున్నారు.


నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్


పోగొట్టుకున్న నగదును అందజేస్తున్న ఆటో డ్రైవర్

జగిత్యాల టౌన్, జూన్ 15: రహదారిపై దొరికిన నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అందించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీ చాటుకున్నాడు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో లెల్లెల బాలకృష్ణ అనే వ్యక్తి బైక్‌పై వెళుతూ తన జేబులోంచి రూ. 21,100 నగదును పోగొట్టుకున్నాడు. అదే సమయంలో అటుగా ఆటో నడుపుతూ వస్తున్న ఆటో డ్రైవర్ గడ్డం శ్రీనివాస్ రోడ్డుపై పడిఉన్న నగదును గమ నించి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజమౌళికి అందజేశాడు. పోగొట్టుకున్న వ్యక్తి బాలకృష్ణగా గుర్తించి నగదును ఆటో డ్రైవర్ చేతుల మీదుగా అ ందజేశారు. తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్‌ను పోలీసులు అభినందించారు.

అప్పుడు 9.8...ఇప్పుడు 10 జీపీఏ

- రీ వెరిఫికేషన్‌తో సవరించిన బోర్డు- ఖని విద్యార్థిని శరణ్యకు 10జీపీఏ


BOARD OF SECONDARY EDUCATION : TELANGANA STATE
S.S.C. PUBLIC EXAMINATIONS
Memorandum of Subject Wise Performance for Passed Candidates
TS-AA 135999
ROLL NUMBER 2407105280 MEDIUM ENGLISH DIST. PEDDAPALLI
CANDIDATE'S NAME CHAKILAM SHARANYA
FATHER'S NAME CHAKILAM SURESH
MOTHER'S NAME CHAKILAM SHARADA
SCHOOL NAME 16170 - SRISIDDHARTHA GDN SCL M COLONY G.KHANI
DATE OF BIRTH 18-05-2009 ONE EIGHT MAY TWO ZERO ZERO NINE

CURRICULAR SUBJECT	GRADE FA	GRADE SA	OVERALL GRADE	GRADE POINT	CO-CURRICULAR AREA	GRADE	GRADE POINT
FIRST LANGUAGE TELUGU	A1	A2	A1	10	VALUE EDUCATION & LIFE SKILLS	A+	5
SECOND LANGUAGE HINDI	A1	A2	A1	10	ART & CULTURAL EDUCATION	A+	5
THIRD LANGUAGE-ENGLISH	A1	A2	A1	10	WORK & COMPUTER EDUCATION	A+	5
MATHEMATICS	A1	A2	A1	10	PHYSICAL & HEALTH EDUCATION	A+	5
SCIENCE	A1	A1	A1	10			
SOCIAL STUDIES	A1	A1	A1	10			


బోర్డు సవరించి విడుదల చేసిన శరణ్య మార్కుల మెమో
(ఇన్‌సెట్‌లో శరణ్య)

కోల్‌సిటీటౌన్, జూన్15: ఎస్సెస్సీ బోర్డు తప్పిదంతో ఓ ప్రతిభ కలిగిన విద్యార్థిని 10జీపీఏకు దూరం కావాల్సి వచ్చింది... తొలుత 9.8 జీపీఏగా బోర్డు ప్రకటించగా విద్యార్థి ప్రతిభపై ఉన్న నమ్మకంతో యాజమాన్యం రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోగా మార్కుల్లో తప్పిదం జరిగిందని బోర్డు సరివరించి సరిదిద్దుకుంది... శనివారం 10జీపీఏ ఉత్తర్వును జారీ చేసింది.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సిద్ధార్థ హైస్కూల్‌కు చెందిన పదవతరగతి విద్యార్థిని చకిలం శరణ్యకు రీ వెరిఫికేషన్‌లో 10జీపీఏ సాధించింది. ఈ మేరకు ఎస్సెస్సీ బోర్డు శనివారం సవరించిన మార్కులను విడుదల చేసింది. ఫలితాల్లో 9.8 జీపీఏగా బోర్డు ప్రకటించడంతో పాఠశాల యాజ మాన్యం అనుమానంతో విద్యార్థి ప్రతిభపై ఉన్న నమ్మకంతో బోర్డుకు రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చే సింది. విద్యార్థినికి సైన్స్ మినహా అన్ని సబ్జెక్టుల్లో 10 పాయింట్స్ వచ్చాయి. కాగా రీ వెరిఫికేషన్‌తో 74 మార్కులకు గాను 70గా ముద్రించింది 9.8గా ప్రకటించింది. కాగా ఎస్సెస్సీ బోర్డు జరిగిన తప్పిదాన్ని సవరించి 74గా ప్రకటిస్తూ 10 జీపీఏగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.విజయానంద్ తెలిపారు.

వర్షాలు కురువాలని గ్రామదేవతలకు జలాభిషేకం


వెల్లుల్లలోని హనుమాన్‌కు నీటితో అభిషేకం చేస్తున్న మహిళలు

మెట్‌పల్లి రూరల్, జూన్ 15: మండలంలోని వెల్లుల్ల గ్రామం లోని మహిళలు సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో విలసిల్లాలని కోరుతూ శనివారం గ్రామ దేవతలకు జలాభి షేకం చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు నీళ్ల బిందెలతో గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగింప ుగా వెళ్లి పోచమ్మ, మైసమ్మ, శివాల యం, లక్ష్మీనర్సింహ, హనుమాన్ ఆల యాల్లోని ఉత్సవ మూర్తులకు నీటితో అభిషేకం చేసి ప్ర త్యేక పూజలు జరి పారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామస్థు లందరూ ఆయురా రోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుళ్లను కోరుకుంటూ జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యు లు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 15: హకీంపేట ప్రాంతీయ క్రీడా పాఠశాల, కరీంనగర్, ఆదిలాబాద్ పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన క్రీడా అధికారి బి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మూడో తరగతి పాసై నాల్గవ తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక విధానం మూడు స్థాయిల్లో జరుగుతుందని పేర్కొన్నారు. మొదట మండల స్థాయిలో ఏడు అంశాలలో పోటీలను నిర్వహి స్తారన్నారు. ఇందులో అర్హత సాధించిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొం టారన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి వారు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రంలోని మూడు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారన్నారు. మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు, జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 27వ తేదీన ఉదయం 8గంటల నుంచి డాక్టర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్‌లో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 01.09.2015 నుంచి 31.08.2016 మధ్య జన్మించిన వారై ఉం డాలన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తెలిపారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

- వరంగల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్‌పర్సన్ కేఎన్ గుట్ట

హుజూరాబాద్, జూన్ 15: విద్యుత్ వినియోగదారుల సమస్యలను విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని వరంగల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్‌పర్సన్ కేఎన్ గుట్ట అన్నారు. హుజూరాబాద్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్ల లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, హైఓల్టేజీ, క్యాటగిరి మార్పిడి, విద్యుత్ సరఫరాలో అంతరాయం, కొత్త సర్వీసులు ఇవ్వడంలో జాప్యం చేయ కూడదన్నారు. విద్యుత్ వినియోగదారుల కోసమే పరిష్కా ర వేదిక నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం పలువురు విద్యుత్ వినియోగదారులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పరిశీలించి పరిష్కరించానలి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చరణ్‌దాస్, నరేందర్, డీఈ లక్ష్మారెడ్డి, ఏఈలు వీరాచారి, శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి చేనేత కార్మికుడి ఆత్మహత్య


వెంకటేశం(ఫైల్)

కరీంనగర్ క్రైం, జూన్ 15: పనులు లేకపోవటంతో ఆర్థిక ఇబ్బ ందులతో చేనేత కార్మికుడు బొల్లబత్తిని వెంకటేశం(54) శనివారం రైలు కిందపడి కొత్తపల్లి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన వెంకటేశం శనివారం వేకువజామున కొత్తపల్లి రైల్వేట్రాక్‌పై వెళ్తున్న గూడ్స్ రైల్ కింద పడ్డాడు. వెంకటేశం రాజన్న సిరిసిల్లలో పవర్‌లూమ్ కార్మికుడిగా పనిచేస్తుండేవాడు. అక్కడే పనిచేసుకుంటూ వారానికి ఒకసారి ఇంటికివచ్చి తిరిగి వెళ్లేవాడు. 6 నెలల నుంచి అక్కడ పనిలేనందున కొత్తపల్లిలోనే ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్నాడు. పిల్లల చదువుల కోసం 2 లక్షల అప్పు చేశాడు. పనిలేక మనస్థాపంతో ఉన్న వెంకటేశం తాను సిరిసిల్లకు వెళ్ళి పని వెతుక్కుంటానని కుటుంబ సభ్యులకు చెప్పి శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. శనివారం ఉదయం కొత్తపల్లి రైల్వేట్రాక్‌పై వెంకటేశం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. వెంకటేశంకు కూతురు, కొడుకు, భార్య ఉన్నారు. కూతురుకు పెళ్ళిచేయలేక, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది వెంకటేశం ఆత్మహత్య చేసుకు న్నాడని మృతుడి భార్య ఇందిర రామగుండం రైల్వే పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి పంచనామా నిర్వహించిన రామగుండం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిడ్జికి పొంచి ఉన్న ముప్పు

- తాత్కాలిక రోడ్డు కోసం వేసిన ఇసుకను తొలగించని అధికారులు
- వరద వస్తే కూలి పోయే ప్రమాదం


తాత్కాలిక రోడ్డు కోసం వేసిన ఇసుక

గంగాధర, జూన్ 15: అధికారుల నిర్లక్ష్యంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. గత ఏడాది దసరా పండుగ సందర్భంగా బతుకమ్మలు వేయడా నికి ఈ బ్రిడ్జి నుంచి కిందకు వెళ్లేందుకు తాత్కాలికంగా ఇసుక వేసి రోడ్డు వేశారు. అనంతరం దాన్ని తొలగించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసి భారీగా వరదనీరు చేరితే ఇబ్బందులు తలెత్తనున్నాయి. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో బ్రిడ్జి గంగాధర, పెగడపెల్లి మండలాలకు వారదిగా ఉంటుంది. నిత్యం ఈ రహదారిపై నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. గతేడాది ఎగువన కురిసిన వర్షాలకు రిజర్వాయర్ మత్తడి నుంచి భారీగా వరద రావడంతో బ్రిడ్జి కొట్టుకు పోయింది. దీంతో వారం రోజుల పాటు రాకపోకలు నిలిచి పోయాయి. శిథిలావస్థలో ఉన్న ఈ బ్రిడ్జికు అధికారులు మరమ్మతులు చేయించాలని, తా త్కాలికంగా వేసిన ఇసుకను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

రామడుగు, జూన్ 15: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రా మానికి చెందిన కత్తెరపాక కనుకయ్య (45) అనే రైతు చి కిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ సురేందర్ తెలి పిన వివరాల ప్రకారం.. దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన కనుకయ్య ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్య వసాయం చేస్తున్నాడు. గత సంవత్సరం కురిసిరన అకా ల వర్షానికి పంట నష్టం వాటిల్లింది. పెట్టుబడులు సైతం రాలేదు. అంతకు ముందు ఉన్న అప్పు వడ్డీతో కలిసి సుమారు 8లక్షల రూపాయలు వరకు పెరిగి పోయింది. అప్పుఎలా చెల్లించాలనే మనస్తాపంతో గత నెల 30న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికి త్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. కనుకయ్య భార్య మణెమ్మ ఫిర్యాదు మే రకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారుల నిరసన

హుజూరాబాద్, జూన్ 15: హుజూరాబాద్ పట్టణంలోని బీసీ హాస్టల్ ఎదుట మున్సిపాలిటీ నిర్మించిన షెటర్లకు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని పలువురు వ్యాపారులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం డబ్బాలు వేసుకొని ఉపాధి పొందుతున్నామని చెప్పారు. అప్పటి మున్సిపల్ చైర్మన్ షెటర్ల నిర్మాణం చేపడుతా మని డబ్బులు తీసుకొని సగంలోనే వదిలేశారని వాపోయారు. మిగితా షెటర్ల నిర్మాణం పనులను తామే సొంత డబ్బులతో నిర్మించుకున్నామన్నారు. గత పదిరోజు లుగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఒక్కో షెటర్‌కు రూ. 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయం మున్సిపల్ కమిషనర్‌కు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. డబ్బులు ఇవ్వకుంటే పాలకవర్గం వేరే వ్యక్తులకు షెటర్లను అప్పగిస్తామని తరుచూ బెదిరిస్తున్నా రన్నారు. రోజు కూలీ చేసుకునే తమను డబ్బుల కోసం పాలకవర్గ సభ్యులు బెదిరించడం సరికాదన్నారు. మున్సిపల్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, ప్రదీప్, అంకూస్, రఘుచారి, రమేష్, రవీందర్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

తాటిపల్లిలో రెండిళ్లలో దొంగతనం

మల్యాల, జూన్ 15: మండలంలోని తాటిపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి రెండు ఇళ్లల్లో దొంగతనం జరిగింది. సిరిమల్ల రాజ్యలక్ష్మి ఇంటికి తాళం వేసి శుక్రవారం కుటుం బసభ్యులతో కలిసి తన తల్లిగారి ఇళ్లు ముత్యంపేటకు వెళ్లింది. అయితే శనివారం ఇళ్లు తాళాలు తీసి ఉండడంతో స్థానికులు సమాచారం అందించారు. రాజ్యలక్ష్మి, కుటుంబ సభ్యులు వచ్చి చూసే వరకు తాళాలు పగులగొట్టి ఉండగా ఇంట్లో బీరువాలోని మూడున్నర తులాల బంగా రు వస్తువులతో పాటు రూ. ఏడు వేలు ఎత్తుకెళ్లారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన దాసరి లక్ష్మీనారాయణ ఇంట్లో కూడా చోరి జరిగింది. ఇంట్లో అద్దెకుంటున్న పిల్లి తిరుపతి గదితో పాటు లక్ష్మీనారాయణ ఇంట్లోనూ తాళం పగులగొట్టి బీరువాలోని తులం బంగా రు ఆభరణాలు, 11 తులాల వెండి వస్తువులతో పాటు రూ.70వేలు నగదు ఎత్తుకెళ్లిన్నట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్‌రహీం తెలిపారు.

ఆలయంలో హుండీ చోరీ

తిమ్మాపూర్, జూన్ 15: నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ ఆది పెరుమాండ్లు హనుమాన్ ఆలయం హుండీని దుండగులు చోరీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ తోట మధు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని శ్రీ ఆది పెరుమాండ్లు హను మాన్ ఆలయములో ఈ నెల 13వ ఆల యానికి వచ్చిన సందర్భంలో హుండీ కనిపించకపో వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బైక్‌పై నుంచి పడి ఒకరి మృతి

మేడిపల్లి, జూన్ 15: ద్విచక్ర వాహనం పై నుంచి పడి సట్ట రాజేందర్(40) అనేవ్యక్తి మృతి చెందాడు. వల్లపల్లి గ్రామానికి చెందిన రాజేందర్ భార్య జల, పిల్లలతో తన పుట్టింటికి పోరుమల్ల వెళ్లింది. శుక్రవారం అర్ధరాత్రి రాజేందర్ భార్యకు ఫోన్ చేసి తాను పోరుమల్ల గ్రామా నికి వస్తున్నానని చెప్పాడు. భార్య రాత్రి ప్రయాణం వద్దని శనివారం ఉదయం రావాలని చెప్పింది. భార్య మాట వినకుండా రాజేందర్ బైక్‌పై పోరుమల్లకు వెళు తుండగా కట్లకుంట గ్రామం శివారులో మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో రాజేం దర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం అటుగా వెళ్లిన వారు గమనించి కుటంబీకులకు సమాచారం అందిచారు. భార్య జల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

ముగ్గురు నిందితుల అరెస్ట్

వెల్గటూర్, జూన్ 15: కప్పారావుపేటలో జరిగిన దాడి సంఘటనలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైన ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా శనివారం వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. కప్పారావుపేటకు చెందిన గాజుల లచ్చయ్య, గాజుల రాకేష్‌లపై గత నెల 4న బీరు సీసాలతో దాడి చేసిన సంఘటనలో ముం జంపల్లికి చెందిన భైరం తరుణ్, భైరం కరుణ్ పనుగంటి మధుకర్ పరారీలో ఉన్నారు. శనివారం ముగ్గురు నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసి ధర్మపురి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు. మెజిస్ట్రేట్ ముగ్గురికి 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

అధ్వానంగా రహదారి

- వెయ్యి మంది విద్యార్థుల కష్టాలు పట్టని పాలకులు
- వానాకాలం వచ్చిందంటే మోకాలిలోతు నీటిలో నడవాల్సిందే


అధ్వానంగా ఉన్న స్కూల్‌కు వెళ్లే దారి

కథలాపూర్, జూన్ 15: కస్తూర్బాగాంధీ, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లాలంటే ఉన్నది ఒకే ఒక దారి. వానాకాలం వచ్చిందంటే చదువుకునేందుకు వెళ్లాలంటే విద్యార్థులకు చుక్కలు కనిపి స్తున్నాయి. ఉధృతంగా వచ్చే వరద నీరు చూసి విద్యార్థులు భయ పడి పాఠశాలకు రోజుల తరబడి గైర్హాజరవుతున్నారు. దీంతో చదువులో వెనకబడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఈ రోడ్డును బాగు చేస్తామని చెప్పడమే గానీ ఏ నాయకుడు కూడా నిధులు కేటాయిం చడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

● **విద్యార్థుల అవస్థలు..**

ఈ రోడ్డు వెంట వెళ్తేనే తప్ప పాఠశాలకు చేరుకోని పరిస్థితి నెలకొనడంతో వరదను సైతం లెక్క చేయడం లేదు. వరుసగా వర్షాలు కురిస్తే పైభాగం నుంచి భారీ వరద వచ్చి పాఠశాలల్లో చేరుతుంది.


మోకాలి లోతు నీటిలో స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు (ఫైల్)

దారి వెంట మోకాలి లోతు వరద నీటిలో నడుచుకుంటూ కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఎన్నో సార్లు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఈ విపత్కర పరిస్థితిని చూసినప్పటికీ స్పందించకపో వడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. మోడల్ స్కూల్‌లో 500 మంది, జూనియర్ కళాశాలలో 250, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతీరోజు వెయ్యి మంది వివిధ ప్రాంతా ల నుంచి వచ్చే విద్యార్థులు ఈ దారి వెంటే నడుస్తున్న నేపథ్యంలో రోడ్డును బాగు పరచడంలో శ్రద్ధ కనబరచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉపాధ్యా యులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షల సమయంలో వరదలోనే నడిచి విధిలేని పరిస్థితుల్లో పరీక్షలకు హాజరు కావాల్సి వస్తోందని వాపోతున్నారు. మండల సర్వసభ్య సమావేశాల్లో కూడా ఈ సమస్యపై చర్చ జరిగినప్పటికీ ఇంజినీర్లు సర్వేలు చేయడంలో అలక్ష్యం ప్రదర్శిస్తున్నట్టు తెలుస్తోంది.

రోడ్డును బాగు చేయాలి..



విద్యార్థులు ఏటా వర్షాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. వానలు కురిసిన సందర్భాల్లో రోజుల తరబడి పాఠశాలకు రాని పరిసి ్థి ఉంది. కళాశాల, పాఠశాల ఆవ రణలో నీరు నిలిచి ఉండడంతో తరగ తుల నిర్వాహణకు ఆటంకం ఏర్పడు తోంది. రోడ్డు వెంట సిమెంట్‌తో కాలువ నిర్మించి మధ్యలో కల్వర్టులు నిర్మిస్తే సమస్య పరిష్కారం కావ డానికి అవకాశం ఉంది.

- రాయికంటి శేఖర్, కథలాపూర్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ-సురేష్‌రెడ్డి


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పెంద్రు రమ-సురేష్‌రెడ్డి

మంథని, జూన్ 15 : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది ముందస్తుగా చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ పెంద్రు రమ-సురేష్‌రెడ్డి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో వివిధ అంశాలపై శనివారం ఆమె వార్డుఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో నిర్వహించే నులి పురుగుల నివారణకు సంబంధించిన టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి 19ఏళ్లలోపు పిల్లలందరికీ ట్యాబెట్స్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా గతంలో మాదిరిగా వరదలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్‌గా వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను కట్టడి చేసేందుకు పారిశుధ్యానికి సంబంధించిన అన్ని జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బంది తమ విధుల పట్ల ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం వహించవద్దని, విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గట్టుల మల్లికార్జునస్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వినతి..

మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ పెంద్రు రమ-సురేష్‌రెడ్డిని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. దీని పై ఆమె సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నేత గణేష్, కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

జూలపల్లి, జూన్ 15 : మండలకేంద్రానికి చెందిన కొండ అనసూయ అనే మహిళ ఇటీవల మృతిచెందగా శనివారం జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 2వేల రూపాయలతో పాటు 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పెగడ చెందు, మెరు గు రమేష్, ఉప్పుల తిరుపతి, దీకొండ అంజనేయులు, పోచమల్లు, సాంబారి అంజనేయులు, బైరి భూమయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే..


ప్రత్యేక అధికారి ఉదయశ్రీని సన్మానిస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి

అంతర్గాం, జూన్ 15: విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని రామగుండం బీజేపీ ఇన్‌చార్జి, పాలకుర్తి జడ్పీటీసీ కందుల సంధ్యారాణిపోచం అన్నారు. శనివారం అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి కేజీబీవీ పాఠశాలను సందర్శించి 10వ తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో ప్రత్యేక అధికారి ఉదయశ్రీ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సంధ్యారాణి రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమానికి ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కస్తూర్బాగాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఆర్‌ఎఫ్‌సీఎల్ సీజీఎం



పోషకులకు బహుమతులు అందజేస్తున్న సీజీఎం సుధీర్‌కుమార్ ఝా

కోల్‌సిటీ, జూన్ 15: ఆర్‌ఎఫ్‌సీఎల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఇటీవల సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీజీఎం సుధీర్‌కుమార్ ఝా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువులో రాణించాలని, క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. విద్యార్థులు మొక్కవోని సంకల్పంతో, దీక్షతో కృషి చేస్తే భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చునని, గురువులు చూపిన దారిలో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. 10వ తరగతిలో అత్యధిక గ్రేడ్ సాధించిన విద్యార్థుల పోషకులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో [illegible]

పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరువు

- ఇటుక బట్టీలు, రైస్ మిల్లుల్లో వరుస సంఘటనలు - సౌకర్యాలు లేని చీకటి గదుల్లో వలస కార్మికుల దుర్భర జీవనం


ఇటుక బట్టీల్లోని కార్మిక కుటుంబాలు ఉండే గదులు


రైస్‌మిల్లుల్లో పనిచేసే కార్మిక కుటుంబాలకు కేటాయించే గది

సుల్తానాబాద్, జూన్ 15: పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న సుల్తానాబాద్ ప్రాంతంలో కార్మికులకు భద్రత కరువైంది. వందకు పైగా రైసు మిల్లులు, ముప్పై ఇటుక బట్టీలు, పలు జిన్నింగ్, కాటన్ మిల్లులు, ప్లాస్టిక్ సంచుల ఫ్యాక్టరీలున్న ఈ ప్రాంతంలో వలస కార్మికులపై వరుసగా లైంగికదాడులు, హత్యలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా అధికార యంత్రాంగం శాశ్వత చర్యలు తీసుకోవడం లేదు. యజమానులు వలస కార్మికుల రక్షణ భద్రత పట్ల శ్రద్ధ చూపడంలేదు. దాంతో సుల్తానాబాద్ రైస్ మిల్లుల ప్రాంతంలో, ఇటుక బట్టీలలో ఇష్టారాజ్యం నెలకొంది. యజమాన్యాలు కేవలం ఉత్పత్తులపైనే కార్మికులపై ఒత్తిడి చేస్తూ వారితో పని చేయించుకుంటున్నారే తప్ప మహిళల రక్షణ పట్ల కానీ వారి భద్రత పట్ల కానీ చర్యలు చేపట్టడంలేదు. వలస కార్మికులు నివాసం ఉండే లేబర్ రూములు ఏమాత్రం ఉండలేని దుస్థితి నెలకొంది. గాలి, వెలుతురు సక్రమంగా లేని గదులను వారికి కేటాయిస్తూ అందులో ఎలాంటి సౌకర్యాల కల్పించడం లేదు. చాలా మిల్లుల్లో కార్మికులు వారి కుటంబ సభ్యులు చీకట్లోనే జీవిస్తున్నారు. కరెంట్ పోయిన సందర్భంలో కూడా కనీసం లైట్ ఏర్పాటు చేయని పరిస్థితిలో యజమాన్యాలుంటున్నాయి. కొన్ని ఇటుక బట్టీల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చిన్నపిల్లలు, ఈడొచ్చిన పిల్లలతో ఉంటున్నారు. చిన్న పిల్లలతో కూడా పనులు చేయిస్తున్నారు. మహిళలకు, ఈడొచ్చిన పిల్లలకు లైంగిక వేధింపులు తప్పడం లేదు.

● వేలాది మంది వలస కార్మికులు

సుల్తానాబాద్ ప్రాంతంలో రైస్ మిల్లులలో దాదాపు రెండు వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. వందకుపైగా ఉన్న రైస్‌మిల్లుల్లో హమాలీ పని చేయడానికి మిల్లు యజమానులు బీహార్, యూపీ తదితర రాష్ట్రాల నుంచి కూలీలను రప్పించుకుంటున్నారు. వారు మిల్లులోనే ఉంటూ ఎప్పుడు అవసరముంటే అపుడు పనులు చేస్తారని అందరు వలస కార్మికులకు వైపు మొగ్గు చూపుతున్నారు. ఒక్కో మిల్లులో 15నుంచి 25మంది హమాలీలు పని చేస్తున్నారు. వీరి కాకుండా ప్రతీ రోజూ దినసరి కూలీ పేరిట మహిళలు కూడా మిల్లుల్లో పని చేస్తారు. ఇతరరాష్ట్రాల వారికి యజమానులు మిల్లు అవరణలోనే చిన్న గదులను కేటాయించి అందులో ఉంచుతున్నారు. మహిళలకు మాత్రం రక్షణ కరువు. భద్రత కరువే.. ప్రతీ రోజు ఏదో చోట లైంగిక వేధింపులు తప్పడం లేదు. చాలా సంఘటనల్లో బయటకు రావడం లేదు.

● ఇటుక బట్టీలలో మరీ దారుణం..

ఇటుక బట్టీలలో వలస కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. కార్మికులు పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో కలిసి బట్టీలలో రాత్రిపగలు తేడా లేకుండా పనిచేస్తారు. రాత్రి వేళల్లో పనిప్రదేశాల్లో లైట్లు పెట్టి వారిచే పనులు చేయించుకుంటున్నారు. కొన్ని బట్టీలలో బాలకార్మికులతో కూడా పనులు చేయించుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. చీకటిగా, అపరిశుభ్రకరంగా ఉండే గదుల్లో నరకయాతన పడుతుంటారు. సరైన వైద్యం, ఇతర సౌకర్యాలు కానీ ఉండవు.

● పట్టించుకోని అధికారులు..

పారిశ్రామిక ప్రాంతంలో అనేక సంఘటనలు జరిగుతున్నా అధికారులు మాత్రం అయా సంఘటనలకు బాధ్యులైన యజమానుల పట్ల గానీ ఆయా పరిశ్రమలపై గానీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలోని రైసు మిల్లులలో ఇప్పటి వరకు పారిశ్రామిక భద్రత రక్షణ చర్యలు పాటించడంలేదు. మిల్లులో ఏపుడైనా ప్రమాదాలు జరిగిన సంఘటనల్లో బాధితులకు న్యాయం, పరిశ్రమల నిర్వాహకులపై చర్యలకు అవకాశం లేకుండా పోతుంది.

● అందుబాటులో గంజాయి

రైసు మిల్లుల్లో ఇటుక బట్టీలలో పని చేసే కార్మికులే లక్ష్యంగా ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు సాగుతున్నాయి. మిల్లుల ప్రాంతంలోని కొందరు గంజాయి విక్రయించే వారు ఉంటారని దాంతో గంజాయి సేవించిన ఇతర రాష్ట్రాల కార్మికులు మత్తులో జోగుతూ ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉంటుంది. గురువారం జరిగిన చిన్నారి ఘటన కూడా మత్తులో జరిగిందని తెలుస్తుంది.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి


వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

కోల్‌సిటీటౌన్, జూన్ 15: రామగుండం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రామగుండం మండల విద్యాధికారి కార్యాలయంలో సీసీఓకి ప్రీతం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని, విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు సరిపడా లేరని, తరగతి గదులలో చదువుకోవడానికి వెలుతురు, బెంచీలు, ఫ్యాన్లు లేవని, రేకులు పగిలిపోవడం వల్ల వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర పడుతున్నారని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్ పెచ్చులు కిందపడి విద్యార్థులు గాయాలపాలయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంగే రాహుల్, పప్పు శ్రీకాంత్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి డిమాండ్

పెద్దపల్లి రూరల్, జూన్ 15 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారి సురేంద్రకుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల్లో అనేక రకమైనా సమస్యలతో నడుస్తున్నాయని, ఫీజులు చెల్లించ లేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలంటే కనీసం మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఉపాధ్యాయులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25వేల ఉపాధ్యాయల పోస్టులను భర్తీ చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కల్వల శ్రీకాంత్, సాయిరాం, ఆజాద్, అశ్విన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



పని స్థలాల పరిశీలన

మందమర్రిటౌన్, జూన్ 15: ఏరియాలోని కేకే5 గనిలోకి శనివారం ఏఐటీయూసీ ఏరియా నాయకులు దిగారు. గనిలోపల పనిస్థలాలను పరిశీలించారు. కార్మికులను తాగునీరు, గాలి గురించి అడిగితెలుసుకున్నారు. సలేంద్ర సత్యనారాయణ, రాజేశం, శ్రీనివాస్, సంపత్, విక్రమ్ సింగ్, సంతు పాల్గొన్నారు.

పకడ్బందీగా, పారదర్శకంగా మెడికల్ బోర్డు

- అనారోగ్య సమస్యలుంటేనే అన్‌ఫిట్ - మోసగాళ్లపై ఏసీబీ, సీఐడీతో విచారణ - సీఎండీ బలరాం

గోదావరిఖని, జూన్ 15: అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం ప్రతినెల నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి కార్మికుడిని తప్పనిసరిగా అన్‌ఫిట్ చేయడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు మోసకారులు కార్మికుల వద్దకు వెళ్లి మెడికల్ బోర్డులో ఎలాగైనా అన్‌ఫిట్‌చేయిస్తామని, వారసులకు ఉద్యోగాలు పెట్టిస్తామని ప్రలోభపెడుతున్నట్లు తెలుస్తోందని, అలాంటి మోసకారులను ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. సింగరేణి మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అక్రమార్కులు ఎవరైనా సరే ఉక్కుపాదం మోపాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ(సీఐడీ)లు కూడా సింగరేణి మెడికల్ బోర్డుపై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియలో అవినీతికి ఎక్కడా ఆస్కారమే ఉండదని, మాయ మాటలతో మోసగిస్తున్న వారు ఎదురైతే వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులకు 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారానైనా తెలియజేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు తప్పని సరిగా అన్‌ఫిట్ చేస్తుందన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణతో పాటు సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా కొత్త ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ ప్రారంభించిందని, ఈ విషయంలో కూడా ఎవరైనా మోసకారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మభ్యపెడుతున్నట్లయితే వారిపై సింగరేణి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియ ఉంటుందని, ఎటువంటి రికమండేషన్లు, ప్రలోభాలకు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులను వంచించే వారిపై కఠిన వైఖరి అవలంబిస్తామని, ఏసీబీ, సీఐడీ విచారణ ద్వారా జైలుకు పంపుతామన్నారు. గతంలో ఈ విధంగా చేసిన కొందరిపై విచారణ జరుగుతుందన్నారు.

ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని బకాయిలు చెల్లించాలి

- ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 15: సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సీతారామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వీకేపీ గనిలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో సంస్థ నిధులు మళ్లించడం, విద్యుత్ సంస్థల నుండి రవాల్సిన బకాయిలన ఇప్పించకపోవడంతో 29 వేల కోట్ల రూపాయలు బకాయిల రూపంలో పేరుకుపోయినట్టు సీతారామయ్య తెలిపారు. 29 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాలని డిమాండ్ చేశారు. లాభాలను ప్రకటించి 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్, సూపర్ వైజర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, మారు పేర్లతో ఉన్న కార్మికల పేర్లను ఒకేదఫాలో మార్పు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కోల్ ఇండియాలో మాదిరి పెర్క్స్‌పై ఆదాయ పన్నును రీయంబర్స్ చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొని, రాష్ట్ర పరిధిలోని బొగ్గు బ్లాక్‌లను దక్కించుకునేలా చూడాలని కోరారు. పెండింగ్‌ల ఉన్న ప్రఎషన్లు వెంటనే ఇవ్వాలని, సంస్థలో ఉన్న ఖాళీలను ఎంటర్నల్ ఉద్యోగులతో భర్తీ చేయాలని సీతారామయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ సెలబస్‌ను వెంటనే ప్రారంభించాలని, కార్మిక వాడలకు పరిశుభ్రమైన తాగు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈగేట్ మీటింగ్‌లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ ప్రకాష్, నాయకులు రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, మహేందర్, రవికుమార్, సంపత్, ఎజ్జ రాజయ్య పాల్గొన్నారు.

బ్యాంకు లింకేజీలో డీపీఎం తిరుపతికి రాష్ట్ర స్థాయి అవార్డు



మంత్రి సీతక్క నుంచి అవార్డు అందుకున్న డీపీఎం తిరుపతి

పెద్దపల్లి, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు లింకేజీలో గడిచిన ఆర్థిక సంవత్సరానికి గాను లక్ష్యానికి మించి 104 శాతం రుణాలు ఇప్పించేందుకు కృషి చేసిన డీఆర్‌డీఓ డీపీఎం తిరుపతికి రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకు లింకేజీలో నిర్ధేశించిన లక్ష్యానికి మించి అదనంగా రుణాలు ఇప్పించడంలో నాతో పాటు కృషి చేసిన ఏపీఎంలు, సీసీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే

ఓదెల, జూన్ 15: అనారోగ్య కారణాల వల్ల అస్వస్థతకు గురైన ఒక వ్యక్తికి నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు రూ.2.30 లక్షల విలువైన ఎల్‌ఓసీ అందజేశారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌ఓసీని శనివారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు పెద్దపల్లి అందజేశారు.

సీజనల్ వైద్యులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ఎలిగేడు, జూన్ 15: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కర్‌రావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ముందస్తు మండల లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ చర్యలు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ నిస్సికిష్టాన, సూపర్‌వైజర్‌లు లక్ష్మణ్, నాగమణి, రాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

ఓదెల, జూన్ 15: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపును రద్దు చేసి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా విద్యాధికారి డీఈవో మాధవికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్కపల్లిలో గల వశిష్ట పాఠశాలను నిబంధనలకు విరుద్ధంగా కట్టిన భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చారన్నారు. వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుంచి దొంగదారిలో విద్యుత్ లైన్ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా అధికారులు సంబంధిత పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

ఓదెల, జూన్ 15 : భాషా పండితుల పదోన్నతుల విషయంలో 70 వేల మంది ప్రాథమిక ఉపాధ్యాయుల ప్రయోజనాలకు నష్టం కలిగించిన అధికారుల తప్పుడు వైఖరికి నిరసనగా స్కూల్ విరామ సమయంలో మండలంలోని మడక యూపిఎస్ పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అర్హతగల ప్రాథమిక ఉపాధ్యాయులను కలుపుకొని కామన్ సీనియారిటీతో స్కూల్ అసిస్టెంట్ భాషా పండిత్ ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కళాకారుడికి సన్మానం



చంద్రపాల్ దంపతులను సన్మానిస్తున్న సమాఖ్య ప్రతినిధులు

కోల్‌సిటీటౌన్, జూన్ 15: ఇటీవల సింగరేణిలో పదవీ విరమణ పొందిన కళాకారుడు చంద్రపాల్ దంపతులను గోదావరి కళా సంఘాల సమాఖ్య సత్కరించింది. శనివారం గోదావరిఖనిలోని సమాఖ్య కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రపాల్ దంపతులను సమాఖ్య బాధ్యులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ చంద్రపాల్ సింగరేణి కార్మికుడిగా సంస్థ సేవలందించడంతో పాటు క్రీడాకారుడిగా, కళాకారుడిగా కోల్‌ఇండియా స్థాయిలో సంస్థ ఖ్యాతిని చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిరి వాసుతో పాటు వివిధ కళా సంఘాలు, కళాకారులు పాల్గొన్నారు.

వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కోల్‌సిటీటౌన్, జూన్ 15: గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థికి చదువు నిమిత్తం వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ శనివారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించింది. 14వ డివిజన్‌లో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రూ.7500 ఆర్థిక సహాయాన్ని వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు, చిన్నారులకు అండగా ఉండి ఆర్థిక సహాయం అందజేస్తున్న వీహెచ్‌ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాల్ల హరీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ రామగుండం ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై ఏపుగా పెరిగిన తుమ్మలు

-తొలగించాలంటున్న రైతులు


కట్టకు ఇరువైపులా పెరిగిన తుమ్మ చెట్లు

కాల్వశ్రీరాంపూర్, జూన్ 15: మండల కేంద్రంలోని నీలకంఠ చెరువుపై తుమ్మలు దారికి అడ్డంగా ఏపుగా పెరిగాయి. దీంతో రైతులు చెరువు కట్టపై నుంచి ఎడ్ల బండి, సైకిల్ పోయేందుకు వీలు లేకుండా ఉండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. కట్టకు ఇరువైపులా తుమ్మలు పెరిగి నడవడానికి కూడా రైతులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీల ద్వారా కట్టపై పెరిగిన చెట్లను తొలగించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

రియాజ్ అహ్మద్‌పై పెట్టిన కేసుల కొట్టివేత: హెచ్‌ఎంఎస్

రామకృష్ణాపూర్, జూన్ 15: సింగరేణి కార్మికులపక్షాన న్యాయమైన హక్కుల కోసం పోరాడే రియాజ్ అహ్మద్‌పై దాడిచేస్తూ అన్యాయంగా అర్ధరాత్రి ఆఫీస్‌ను కూల్చి, అట్రాసిటీ కేసులు పెట్టించిన కేసులన్నీ బూటకమని న్యాయస్థానం ఆ కేసులను కొట్టివేసిందని హెచ్‌ఎంఎస్ నాయకులు పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు న్యాయం వెంటే ఉంటారని మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, చొప్పరి రామస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.